రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు





PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd


సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 115 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 23 ఏప్రిల్ 2025




# హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం

– పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ

**హైదరాబాద్,ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్(రాష్ట్ర ప్రభుత్వం)ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతి యుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భ ంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా– తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.



# కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

- కాల్పుల్లో 27 మంది పర్యాటకులు మృతి
- మరో 20 మంది పరిస్థితి విషమం

**శ్రీనగర్,ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాట కులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి వివరాలు 2లో




# సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

**న్యూఢిల్లీ, 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు వివరాలు 2లో

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి



**హైదరాబాద్,22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో వివరాలు 2లో

# తెలంగాణలో ముదురుతున్నా ఎండలు



# కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం
- అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకున్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



**హైదరాబాద్,22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయి స్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తు న్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపి వేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ–ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. వివరాలు 2లో



# ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

- భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
- కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ ఆలో చనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వివరాలు 2లో



# ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

- జమ్ముకశ్మీర్‌కు హోంమంత్రి అమిత్ షా

# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

- మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**హైదరాబాద్,ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరా బాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్‌ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబం ధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటి స్తారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన వివరాలు 2లో

## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

(మొదటి పేజీ తరువాయి)

68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి.అయితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝూ, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు.కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు.తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. ఎన్ని కకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగ నున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్ల సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది.పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.

## తెలంగాణలో ముదురుతున్నా ఎండలు

**• 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక**



**హైదరాబాద్,ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణో గ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది.ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది. రేపటు నంచి 3 రోజుల పాటు- 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

## పొన్నాల ఇంట్లో చోరీ కేసు ఛేదన

**- దొంగతనం చేసిన యూపివాసుల పట్టివేత**

**హైదరాబాద్,ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ కేసును ఫిలింనగర్ పోలీసులు ఛేదించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జనవరి 10వ తేదీన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు నిందితులు ఉత్తరప్రదేశ్ కి చెందిన వారిగా గుర్తించారు. యూపీకి చెందిన రాజ్ కుమార్ పాండాతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్92లో పొన్నాల లక్ష్మయ్య తన సతీమణి అరుణాదేవి నివాసం ఉంటు-న్నారు. జనవరి 10న సమీపంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయానికి వెళ్లి వచ్చారు. మరుసటి రోజు ఉదయం బెడ్రూమ్ తలుపులు, కబోర్డు తెరిచి ఉన్నట్లు- గుర్తించారు. అల్మారాలో భద్రపరిచిన రూ.10లక్షల బంగారు ఆభరణాలు, రూ.1.5 లక్షల నగదు కనిపించకపో వడంతో అరుణాదేవి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

(మొదటి పేజీ తరువాయి)

ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు.విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలిన డకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణ చేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్ బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్య దర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయే షన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటిం గ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్ర మార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీ డియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

**• పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్‌లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.




## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్‌లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహాశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహాశీల్దార్, డిప్యూటీ- తహాశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరోసారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

**• జమ్ముకశ్మీర్‌కు హోంమంత్రి అమిత్ షా**



**శ్రీనగర్,ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇవాళ పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని అమిత్‌షాను ప్రధాని ఆదేశించారు.ఈ ఉగ్రదాడిపై అమిత్ షా స్పందిస్తూ.. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించిందన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించానని, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించానని చెప్పారు. అత్యవసర భద్రతా సమీక్ష కోసం తాను శ్రీనగర్ వెళ్తున్నానిని వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి ట్వీట్ చేశారు.కాగా ఈ ఉగ్రదాడిని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు మానవ మృగాలని, ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదని సోషల్ మీడియా వేదికగా ఒమర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**రేగొండ, ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ ఆర్.ప్రియాంక అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గోరికొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో వెయ్యి రోజుల ప్రాముఖ్యత, ఇంట్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ, SSFP లోప పోషణను నివారించడం, ఉబకాయాన్ని తగ్గించడం నినాదాలతో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ మహిళలు గర్భిణీ నుంచి బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల కాలం వరకు వెయ్యి రోజుల అవుతాయని... ఈ కాలంలో మహిళలు తీసుకునే చర్యలపైనే బిడ్డ తదుపరి జీవితం ఆధారపడి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాల్లో బిడ్డ వయస్సు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అనంతరం మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వరకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రమీల, భూదేవి, బేబీ, నర్మద, అనిత, రజిత, సుగుణమ్మ, శాంతమ్మ, కిశోర బాలికలు మేఘన, అక్షర, సాయి ప్రకృతి, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మోడల్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం








**ఖానాపూర్, ఏప్రిల్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** 2024-25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఐపీఈ ఫలితాల్లో ఖానాపూర్ మండలం బుధరావుపేట మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల అభినందన సమావేశంలో ప్రిన్సిపల్ పెర్క సునీత మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళిక మరియు విద్యార్థుల శ్రమకు తగ్గ ఫలితాలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. తమ ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషిని అభినందించారు. నూతనంగా బదిలీపై వచ్చిన అధ్యాపక బృందం చక్కటి ఫలితాలు సాధించడంలో ముందుండి కృషి చేశారని అధికారులు తల్లిదండ్రులు ప్రశంసించారు. మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. బైపీసీ రెండవ సంవత్సరం బానోతు దివ్య 971, అక్షిత 956 యామిని 930 ఎంపీసీ రెండవ సంవత్సరం శివదుర్గ 948, గీతిక 941 చందన 933 రచన 926 సీఈసీ సెకండ్ ఇయర్ బి శ్రీవల్లి 920 మేఘన 911 మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కే ఉదయ్ కుమార్ 461 మార్కులు ఎం ప్రశాంత్ 441 మార్కులు కె.ఉమేష్ 432 సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో బి భవిత 402, కళ్యాణి 387 మార్కులు సీఈసీ మొదటి సంవత్సరంలో సరస్వతి 378 శ్రావ్య 378 మార్కులు సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో సీనియర్ పిజిటి కాసుల రవికుమార్, ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, సయేరా తస్నిమ్, రాజేందర్, వేణు, రాజేంద్రప్రసాద్ పద్మావతి శ్రీధర్, నర్సయ్య చారి స్రవంతి విగ్నేశ్వర రావు, రాజ్ కుమార్ విష్ణువర్ధన్ వాసిం జేవియర్ శ్రీనివాస్ రాధిక మరియు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలలో కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల ప్రభంజనం...



**కరీంనగర్, ఏప్రిల్22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మూడు సంవత్సరాల నుండి ప్రభంజనం సృష్టిస్తున్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను బి అక్షిత్ సాయి 467, టి సిద్ధార్థ 467, కే హన్సిక 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంకుతో పాటు డి మణికంఠ 466, కే ప్రీతిక 466, వీ లక్ష్మీ నిహాల్ 466, డి వినూత్న 466 మరియు ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను ఎం శ్రీ సంహిత 436, మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించగా మరియు అలీనా ఇఖ్రా 434 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సాదియా కౌనాన్ 991 మరియు డి వజ్ర 989, సిహెచ్ జస్వంత్ 988, జి సాత్విక్ 986, ఎన్ నిత్యశ్రీ 985 మరిన్ని అత్యుత్తమ మార్కులు సాధించారు ఇట్టి కార్యాక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ కుంట రమేష్ రెడ్డి, ఏజీఎం తిరుపతి, వైస్ ప్రిన్సిపాల్ రవి, ఏవో ఏ.జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి అత్యుత్తమా ఫలితాలు సాధించినా విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందన్ని నారాయణ విద్య సంస్థల జిఎం కాట్రగడ్డ శ్రీనివాస్ రావు, కోర్ డీన్ ఎన్ నటరాజన్, అభినందించారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, ఏప్రిల్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 01, 02, 03,14, 43 డివిజన్ల పరిధిలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా.., మంజూరైన 52 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు రూ. 13లక్షల 99 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని, పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని, ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రూ. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు రాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 01, 02, 03, 14, 43, డివిజన్ల పరిధిలో ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మోషన్ కాలేజీ విద్యార్థుల విజయకేతనం



**హనుమకొండ, ఏప్రిల్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం బుధవారం ప్రకటించిన ఫలితాలలో హన్మకొండ నయీం నగర్ లోని రాజస్థాన్ కోటా బ్రాంచ్ అయిన మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురావేశారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. బైపీసీ రెండవ సం. లో గండ్ర షణ్ముఖశ్రీ 993, (2538219964) షగుప్త 992 (2538319813) బండి రేణుక 991 (2538219119) మార్కులు, ఎంపీసీ విభాగంలో గుండవేని అశ్విత 992 (2538219190) మార్కులు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సర విభాగంలో చింతాకుల శ్రీతేజ (253811 8578) పల్లిక శ్రీవర్ధిత 467 (2538119364) దేవాన్ష్ చౌహాన్ 467 (2538119391) తీర్థాల అశ్విత 466 (2538118493) బిట్ల హాసిని 466 (2538120517) మర్రి శ్రీష్మ 465 (253811 8536) అక్కనపల్లి నిహారిక 465 (2538119265) ఇమ్మిడి శరణ్య 465(25381 21123) మార్కులు, బైపిసి విభాగంలో వోల్లోజి హరి హరణి 430 (2538118220) దుంపటి శ్రీనిత 430 (2538119446) వీరితో పాటు చాలా మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం జరిగిందని వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు, వారికి తోడ్పడిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు మోషన్ కాలేజీ యాజమాన్యం తరపున ప్రత్యేక అభినందన తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్ కోటా అధ్యాపకులు అనూప్ కపూర్, రామన్ పండా, ప్రదీప్ పాఠక్, సురేందర్ కుమార్ సాహు, శ్రీనివాస్ రెడ్డి, సరోత్తం రెడ్డి, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, మండల రాజు, లక్ష్మణ్, మౌనిక, నాగరాణి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# రైతుల ధాన్యం తరుగు తాలు పేరుతో ఇబ్బంది పెడితే అధికారులదే బాధ్యత..



**భూపాలపల్లి, ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. చిట్యాల మండలం, నవాబ్ పేటలో గ్రామంలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగంగా, సమర్థంగా జరగాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని సూచించారు. కొనుగోలులో అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఇటువంటి చర్యల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సమయానుకూలంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండటం వల్ల అకాల వర్షాల ఇబ్బందులు వస్తాయని అన్నారు. తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే అధికారులదే భాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ హేమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మార్కెట్ కమిటీ, చైర్మన్ గుమ్మడి శ్రీదేవి. జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కృష్ణయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర పరామర్శ




**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి మున్సిపాలిటీ పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి బోడ పద్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అలాగే, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ చల్లా రేణుక కూడా ప్రమాదంలో గాయపడ్డారు. ఈ ఇద్దరినీ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మంగళవారం పరామర్శించారు. అంతేకాకుండా, ఇటీవల 20వ వార్డు అధ్యక్షుడు మల్లారెడ్డి గారి తండ్రి మరణించగా, గండ్ర వెంకట రమణా రెడ్డి వారి కుటుంబ సభ్యులను కూడా కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**పరకాల, ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో., ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశను ప్రకారం తేదీ.24.4.2025 ( గురువారం ) రోజున ఉదయం 11:00 గంటలకు ప్రో., ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయ బడునని, కావున ఆసక్తి కలిగినవారు ప్రో.ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలం లో పాల్గొనవచ్చని ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో చలో బస్తీ కార్యక్రమం




**పరకాల, ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న గావ్ చలో బస్తీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరకాల పట్టణంలోని 21 వార్డులో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ వార్డులో ఉన్నటువంటి సంఘ ప్రముఖులను, ప్రజలను కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు భారతదేశ అభివృద్ధిలో ప్రథమ పాత్ర పోషిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేస్తున్నారు సబ్ కాసా ద్ సబ్కా వికాస్ నినాదంతో భారతదేశాన్ని ప్రజలు ఒకతాటి మీదికి తీసుకొస్తూ2047 వరకు భారతదేశాన్ని వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు తీసుకుపోతున్నారు ప్రజలకు వివరించడం జరిగినది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శ ఆర్ పి జయంతి లాల్, ఈ వార్డ్ ఇంచార్జ్ వెలిశెట్టి శారదగారు అదేవిధంగా మేకల రాజవీరు బూత్ అధ్యక్ష మరాటి నర్సింగ రావు మెంతుల సురేష్. సుర రాజయ్య. స్వామి. సీనియర్ నాయకుడు బండి సమ్మయ్య కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో సతీష్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం

**పరకాల, ఏప్రిల్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంటర్మీడియట్ ప్రకటించిన పరీక్ష ఫలితాలలో మంగళవారం సతీష్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభకరబరిచారు. ద్వితీయ సంవత్సరం BiPC విభాగంలో 1000 మార్కులకు గాను MD. జియానిషత్ 951 మార్కులు ఇది విభాగంలో MD మాహినే 947 మార్కులు, మమతా చౌదరి 909 మార్కులు, CEC విభాగంలో ధనలక్ష్మి చౌదరి 880 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల (ప్రిన్సిపల్ K. జనార్ధనరావు, డైరక్టర్ K. రాజు, అధ్యాపక బృందం సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన



**రామడుగు, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం, ప్యాడి క్లీనర్ పనితీరును పరిశీలించారు. ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాలు ధాన్యాలను వేరువేరు కల్లాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈఓ వేణు కుమార్, ఐ.ఈ.ఆర్.పి తిరుమల దేవి, ప్రధానోపాధ్యాయులు పద్మజ, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం సందర్శించిన కలెక్టర్



**రామడుగు, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులతో ముచ్చటించారు. టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. టైం టేబుల్, సిలబస్ ప్రకారం భవిత కేంద్రం నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున భవిత కేంద్రాలకు అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్, సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. ప్రతి భవితా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిత కేంద్రం పరిధిలోని వి.వోలు సందర్శించి సేవలను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈఓ వేణు కుమార్, ఐ.ఈ.ఆర్.పి తిరుమల దేవి, ప్రధానోపాధ్యాయులు పద్మజ, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్ సభ, రాజ్యసభ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ని సభ్యుర్యాలుగా నియమించారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ ఒక బులెటిన్ విడుదల చేశారు. కమిటీ చైర్ పర్సన్ గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. లోక్ సభ నుండి లవ్లీ ఆనంద్ మరో 17 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభ నుండి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు.

## రథోత్సవ సభ విజయవంతం చేయాలి

**- 27న వరంగల్లో జరిగే రథోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**రాయికల్ ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రాయికల్ బి.ఆర్.యస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు పట్టణం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు తురగా శ్రీధర్ రెడ్డి, మారంపెల్లి సాయికుమార్, వళ్ళకొండ మహేష్ గౌడ్, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ మాజీ కోఆప్షన్ సభ్యులు సోహైల్, పెండేల వనిత గణేష్, వార్డు ఇంచార్జ్ లు ఏనుగుందుల లింగం గౌడ్, ఇంతియాజ్, బాబా, ప్రసాద్, రాంచంద్రం, వినోద్ బి.ఆర్.యస్ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ స్ఫూర్తితోనే రేవంత్ సర్కార్ ముందడుగు...

**● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**మానకొండూర్, ఏప్రిల్22(పీసీడబ్ల్యూ న్యూస్):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం గంగిపల్లి, కొండపల్కల గ్రామాల్లో సింగిల్ విండ్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలన్న సంకల్పంతో పని చేయగా, ఆయన స్ఫూర్తితోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్నారన్నారు. అందులో భాగంగానే మహిళలను అన్నిరంగాల్లో ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తోందన్నారు. ఆ క్రమంలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు అంతేకాకుండా ప్రభుత్వ పథకాల్లోనూ వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, గంగిపల్లి సింగిల్ విండో చైర్మన్ నల్ల గోవింద్ రెడ్డి, డైరెక్టర్లు వాల అంజిత్ రావు, మాడ తిరుపతిరెడ్డి, సుధగోని తిరుపతిగౌడ్, ముల్కల సుధారాణి, పంజాల శ్రీనివాస్, మీస సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఎం.రామకృష్ణ, దూలం దేవేంద్ర వీరస్వామి, పంజాల సంపత్, రావుల పెద్ద రవి, చిన్న రవి, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, నాగిశెట్టి రాజయ్య, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ రాములు, అయిత అనిత, లంబు సరిత తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయి పట్టణ కమిటీ ఎన్నిక

**● బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ ఆదేశాలతో**

**● బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**





**నర్సంపేట, ఏప్రిల్ 22, (పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా పార్టీ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన మంగళవారం రోజు పూర్తిస్థాయి పట్టణ కమిటీ వేయడానికి ముఖ్య అతిథిగా పట్టణ సంచార ప్రభారిగా దుంకదువ్వ రంజిత్ విచ్చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటే ఒక క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ సామాన్య కార్యకర్తలు నాయకులుగా ప్రజా ప్రతినిధులుగా చేసేటటువంటి పార్టీ అని పార్టీలో కష్టపడితే ఉన్నతమైన స్థానాలకు చేరచ్చని పార్టీ కోసం పనిచేసి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేటలో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామ్ చందర్, మాజీ కౌన్సిలర్ గోల్యా నాయక్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ గౌడ్, దుగ్యాల సమ్మయ్య, జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత పట్టణ మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, పట్టణ బిజెపి నాయకులు కందికొండ శ్రీనివాస్, పొనుగోటి రవింద్ర చారి, ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, ఘౌటం నిశాంత్, ఠాకూర్ శివాంజన్ సింగ్, వల్లజీ నరేందర్, చేను నరేష్, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, చిలుక కుమార్, కందికొండ ప్రభాకర్, సామల ప్రవీణ్ కుమార్, తాటికాంటి రవికుమార్, బసికే శోభన్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, తప్పెట్ల సతీష్, రాజేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన కలెక్టర్

**రామడుగు, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. 100 శాతం ఇండ్లు స్లాబ్ లెవెల్ కి చేరేలా లబ్దిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి...

**● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**







**మానకొండూర్, ఏప్రిల్22(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల కన్నా ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మంగళవారం మానకొండూర్ మండలం దేవంపల్లిలోని గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థి ఎస్.అనురాగ్ తోపాటు జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయిన మరో 12 మంది విద్యార్థులను ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారనడానికి ఇక్కడి విద్యార్థులు జేఈఈ పరీక్షల్లో సాధించిన ఉత్తమ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు సాధించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ర్యాంకు సాధించిన అనురాగ్ తోపాటు జేఈఈ లో క్వాలీఫై అయిన మరో 12 మంది విద్యార్థులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడిన అద్యాపక బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. విద్యార్థులను చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని అధిగమించడానికి సాధన చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విజయం మన సొంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేష్, దూలం దేవేంద్ర, నాగిశెట్టి రాజయ్య, బండి మల్లేశం, గుడాల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, జీడి శ్యామ్, బుర్ర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి రక్షణ విషయంపై జిల్లా కోర్టులో జూన్ 10కి వాయిదా

**● న్యాయం గెలిచేవరకు పోరాటం ఆగదు: తాడూరి గగన్ కుమార్**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఏప్రిల్ 22, (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని కాప్రా మండల పరిధిలోని సర్వే నెంబర్ 199/1 ప్రభుత్వం స్టేడియం కోసం కేటాయించిన భూమి ఇందులో అంతర్భాగ శ్మశాన వాటిక స్థలం విషయంలో భాగంగా కోర్టు లో ఎ ఎస్ 45/2023 కేసు విషయంలో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. ఈ రోజు జిల్లా కోర్టులో విచారణ లో భాగంగా ప్రభుత్వ రెవెన్యూ జి.పి గారు తేదీ 01/04/2025 నాడే లోయర్ కోర్ట్ రికార్డు ( ఎల్ సి ఆర్ ) తో పాటు రిటర్న్ ఆర్గ్యుమెంట్స్ కాఫీ కోర్టుకు సమర్పించినప్పటికీ గౌరవ జడ్జిగారు పిటిషన్ దారు నుండి ఆర్గ్యుమెంట్స్ వినేందుకు ఈ రోజు విచారణ జరపగా పిటిషన్ దారు తరుపు అడ్వకేట్ కోర్టుకు హాజరు కాకపోవడంతో కేసుని తేదీ 10/06/2025 కి వాయిదా పడింది ఈ కేసులో స్టేటస్కో కొనసాగుతుంది ప్రభుత్వ భూమి రక్షణలో భాగంగా నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని జమ్మిగడ్డ స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ తెలిపారు.

## పోలీస్ నిర్బంధంలో బిఆర్ఎస్ నాయకులు

**● మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ● మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ● బిఆర్ఎస్ పార్టీనాయకులు**



**ఖానాపూర్, ఏప్రిల్ 22, (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలో 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిన స్పందించనీ ప్రభుత్వం రైతులను ఓదార్చని కాంగ్రెస్ పార్టీ నాయకులుఅకాల వర్షలతో తీవ్రంగా నష్టపోయిన రైతులు పెట్టుబడి మొత్తం పెట్టీ చివరి దశలో పంట చేతికి వచ్చే సమయంలో జరిగిన నష్టానికి రైతుల కొరకు అనేక మార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ధర్నాలు, రాస్తారోకోలు, చేసిన కూడా రైతుల నష్టాన్ని గుర్తించనీ ప్రభుత్వం ఇదే విషయమై బిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం, రైతులు, అనేక పోరాటాలు చేసిన ఎలాంటి ఫలితం లేకపోగా మంగళవారం జిల్లా కలెక్టర్ కి మరియు, ప్రభుత్వ అధికారులకు వివరించాలని ప్రయత్నం చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వాన్ని పోలీస్ పహారాలో నిర్బంధించి రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వానికి భవిష్యత్ లో ప్రజలు మంచి గుణపాఠంచెబుతారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ ని కలవడానికి సిద్ధమైన నాయకులను బయటకు వెళ్లకుండా పహార కాస్తున్న పోలీసులు ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి గుగులోబాలు మచ్చిక అశోక్ వల్లెపు సోమయ్య ఆబోతు అశోక్ మర్రి రామస్వామి తేజావత్ బాలు నాయక్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# భయమేరగని నిప్పు కనికలే మన బిఆర్ఎస్ కార్యకర్తలు

- అక్రమ కేసులకు అదిరేది లేదు, బెదిరేది లేదు
- ఎన్నికల హామీలను అమలు చేయలేక పోతున్న ప్రభుత్వం
- ప్రభుత్వం యొక్క వైఫల్యాలు కోకొల్లలు
- భయపెట్టి పెత్తనం చెలాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గ్యాస్ పైసలు గాలికేనా..?, మహాలక్ష్మి స్కీమ్ పేరుకేనా..?, ఆడబిడ్డను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణన్న.





**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రజతోత్సవ సభకు ఆహ్వానిస్తూ భూపాలపల్లి మున్సిపాలిటీలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో 9వ,10వ మరియు 27వ,8వ, 21వ,22వ 3వ వార్డులో బైక్ ర్యాలీ తీస్తూ పర్యటించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు.420హామీలు ఇచ్చి ప్రజలను చీట్ చేసి పదవులను అనుభవిస్తున్న కాంగ్రెస్ నాయకులపై చీటింగ్ 420 కేసులు పెట్టాలని,అందుకు వారు అర్హులన్నారు.రజతోత్సవ సభకు రాకుండా ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన మా సభను ఆపడం ఎవరితరం కాదు, ప్రజలను గ్రామానికి 100 మంది చాలు అంటే లేదు సార్ ప్రతి గ్రామం నుండి 200 నుండి 300 వరకు సభకు మేము వస్తామని,మా సొంత వాహనాలు ఏర్పాటు చేసుకుని వస్తామని అంటున్నరన్నారు.ఈ సభ ద్వారా 10 లక్షల మంది ఒక్కసారి పిడికిలి బిగించి జై కేసీఆర్ అంటే రేవంత్ రెడ్డి గొంతు తడి ఆరిపోవాలని ఏప్రిల్ 27న జరిగే రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొన్ని సభను విజయవంతం చేయాలని కోరారు.

# కొడుకును రోకలితో కొట్టి చంపిన తండ్రి...

- కొడలితో అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని హత్య
- పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు మొండయ్య.
- జయశంకర్ జిల్లాలో ఘటన.....



**రేగొండ,ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారం పి సి డబ్ల్యూ న్యూస్. కన్నతండ్రే కాలయముడయ్యాడు. వావి వరసలు మరిచి కొడలతోనే అక్రమ సంబంధం పెట్టుకుని కొడుకు కాసం ఓదేలు(35)ను రొకలితో తలపై కొట్టి హతమర్చాడు. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాకపల్లి గ్రామానికి చెందిన కాసం ఓదెలు 108 అంబులెన్స్ డ్రైవర్గా



పనిచేస్తూ జీవనం గడుపుతున్నట్లు తెలిపారు. 14ఏళ్ల క్రితం పరకాల మండలం సీతరాంపూర్కు చెందిన దేవితో వివాహం జరిగినట్లు పేర్కొన్నారు. ఓదెలు తండ్రి మొండయ్య కొడలితో పెళ్లి అయిన నాటినుంచి అసభ్యంగా ప్రవర్తించే వాడని పేర్కొన్నారు. ఈ విషయమై గతంలో పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు జరిగినప్పటికి మొండయ్య ప్రవర్తనలో మార్పు రాలేదని దీంతో తండ్రి,కొడుకుల మద్య నిత్యం గొడవలు జరుగుతున్నట్లు వెల్లడించారు. సొమవారం ఓదెలు పెళ్లిరోజు కావడంతో రాత్రి ఇంట్లో కేక్ కట్ చేస్తుండగా తండ్రి, కొడుకుల మధ్య గొడవ జరగడంతో ఇంటి సమీపంలో ఉన్న కురుమ లక్ష్మినారాయణ తన ఇంటికి తీసుకెళ్లి సర్దిచెప్పడంతో గొడవ సద్దమనిగింది. ఎప్పటికైనా తన కొడుకు ఓదేలు తనకు అడ్డుతగులుతున్నాడని అనుకున్న తండ్రి మొండయ్య ప్లాన్ ప్రకారమే ఆరుబయట నిద్రిస్తున్న ఓదేలు తలపై బలంగా రొకలితో కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. కొడుకును చంపిన తండ్రి జిల్లా కేంద్రానికి బస్సులో వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయినట్లుగా సమాచారం. కాగా భార్య పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# ధరిత్రి దినోత్సవ గోడ ప్రతి ఆవిష్కరణ...

**కరీంనగర్,ఏప్రిల్22(పీసీడబ్ల్యూ న్యూస్):** సర్వోదయ సేవాసమితి అధ్యక్షుడు తోట లక్ష్మణరావు ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా' సేవ్ మీ, గోడ ప్రతి ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక వైశ్య భవన్ లో సర్వోదయ సేవాసమితి అధ్యక్షుడు తోట లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల భూమి పై కాలుష్యం తీవ్రంగా పెరుగుతుందని , అది ప్రకృతికి ఎంతో హాని కలిగిస్తుందని దీనిపై ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. అనంతరం వైశ్య భవన్ నుండి రామాలయం టెంపుల్ వరకు ర్యాలీగా బయలుదేరి ప్లాస్టిక్ వద్దు జ్యూట్ బ్యాగుల ముద్దు అంటూ నినాదాలు చేస్తూ వైశ్య భవన్ కి తిరిగి వచ్చారు. సామ నారాయణ కొమరవెల్లి వెంకటేశం, నలుమచు సుదర్శనం, పెద్ది లక్ష్మీనారాయణ లతో పాటు తదితరుల పాల్గొన్నారు.




# ప్రపంచంలోనే అతి పురాతన మతం హిందూమతమే...

- ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్22(పీసీడబ్ల్యూ న్యూస్):** హిందూ మతం ప్రపంచంలోనే అతి పురాతన మతంగా విరసిల్లుతుందని , హిందూ మత చరిత్ర అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల మీద ఆధారపడి ఉందని ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి అన్నారు. కరీంనగర్ పట్టణం మళయాల సద్గురు గీతామందిర మఠంలో సద్భావన సదస్సు జరిగింది.ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ హిందూ మతం చరిత్ర భారతదేశ రాతియుగం నుండి ఉనికి చాటుతుందన్నారు. 7వ శతాబ్దంలో పుట్టుకొచ్చిన ఇస్లాం కేవలము 100 సంవత్సరాల్లోనే మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించిందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలలో రాజు ఓడింపబడి అతను ఏ మతాన్ని ఆచరిస్తే,ఆ దేశ ప్రజలందరు అదే మతం స్వీకరించే పరిస్థితి ఉండేదని , కాని భారతదేశం ఇందుకు భిన్నంగా ఉండేదని ,రాజు ఓడించబడ్డప్పటికి,ప్రజలు మతం మారలేదన్నారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని , భారతదేశం అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల సమన్వయంగా అనేక పునాదులతో ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేద కాలంలో హిందూ మతం , బౌద్ధమతం, జైన మతాలు విరసిల్లాయన్నారు. అనంతరం గుప్త సామ్రాజ్య కాలాన్ని పురాణాల కాలంగా పిలిచేవారని, ఈ కాలం. హిందూ మత చరిత్రలో సువర్ణ కాలంగా వ్యవహరింపబడిందని పేర్కొన్నారు. ఈ కాలంలోనే సమాఖ్య, యోగ, న్యయ, వైశేషిక , మిమాంస, వేదాంత అనే ఆరుహిందూ వేదాంత శాస్త్రాలు ఉద్భవించాయన్నారు. ఎంతో చరిత్ర కలిగిన హిందూ ధర్మాన్ని, హిందూ భావజాలాన్ని పెద్దలు తమ పిల్లలకు తమ అందించాల్సిన అవసరంఉందన్నారు., హిందూ ధర్మం ,సంస్కృతి,సంప్రదాయాలను అందించకుండా,ఆస్తులను సంపాదించటంలో, వస్తుప్రపంచంపై మక్కువ పెంచుకోవటం అనర్థాలకు మూలం అవుతుందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో సద్భావన సదస్సు నిర్వాకులు అశోక్ రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి ఎ.డి.నిరంజనాచారి , ఎలగందుల సత్యనారాయణ లతో పాటు65 మందిపురప్రముఖులుపాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డినీ సన్మానించిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్

**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్22(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఆత్మీయ సోదరుడు ఆత్మ కమిటీ చైర్మన్ గా మరిపెడ మండలం గిరిపురం రైతు వేదిక లో ప్రమాణ స్వీకారం చేసి ఆత్మ చైర్మన్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి గారు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శ్రీ తిరుమల గార్డెన్స్ లో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపెల్లి ఉపేంద్రం ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు ఘనపురపు అంజయ్య,జాతీయ బిసి సంఘం మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు బండారు వెంకట రమణ మా ఘనంగా సన్మానించడం జరిగింది.తదనంతరం ముఖ్యులు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో అందరికి సుపరిచితులైన నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ గా డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్. ప్రత్యేక శ్రద్ధతో వారికి పదవి ఇవ్వడం పట్ల మేమందరం వారికి ప్రత్యేక జై భీమ్ లు తెలుపుతున్నాము. అంబెడ్కర్ సంఘం జిల్లా అద్యక్షులు కామ సంజీవరావు,మాజీ వైస్ చైర్మన్ ఏం డి. ఫరిద్,సీనియర్ వాకర్ మాచర్ల రమేష్, ఎబిఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు ఇనుగుర్తి సుధాకర్,ఉషోదయ ప్రెసిడెంట్ పాలబిందెల మల్లయ్య,మెకానిక్ సంఘం జిల్లా అద్యక్షులు మండ విక్రమ్ గౌడ్,మామిండ్ల నర్సింహా రావు,ఎల్.ఐ.సి.ఏజెంట్ తీగల రాజేందర్,సీఐటీయూ నాయకులు నాగన్న, మెడికల్ రవి,ముద్దంగుల మల్లేష్, పాటు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ పర్వదినం ఆఫర్లు

- ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్
- తన్విక కలెక్షన్ ప్రారంభం



**ఖమ్మం, ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్ (ప్రతినిధి) :** బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను, తన్విక కలెక్షన్ ను మంగళవారం సగర్వంగా ప్రారంభించింది.ఈ శుభసందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడానికి విలువ, నమ్మకం శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్, తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డీల్స్ అందిస్తోంది.అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ ఫోన్స్ అండ్ అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపు అందిస్తోంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ ఎంతో విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో వినియోగదారులు పెట్టుబడి పెట్టడానికి ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తున్నాయి.ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చడానికి అడ్వాన్స్ బుకింగ్లతో ఉచితంగా వెండి నాణెంను అందిస్తోంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులు తాము కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10 శాతం చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చన్నారు. బంగారం ధరల పెరుగుదల నుండి రక్షణ పొందవచ్చు. బుక్ చేసిన రోజు మార్కెట్ ధర లేదా ఆభరణాలు తీసుకునే రోజు మార్కెట్ ధర ఈ రెండింటిలో ఏది తక్కువైతే దానినే తుది ధరగా నిర్ణయిస్తారు. తద్వారా కస్టమర్లకు సాధ్యమైనంత ఉత్తమ విలువ అందించబడుతుంది. అక్షయ తృతీయ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 'డివైన్' అనే ప్రత్యేకమైన బ్రాండ్ కింద 'తన్విక' అనే కొత్త ఆభరణాల సేకరణను ఆవిష్కరించింది. భక్తి స్ఫూర్తిని జరుపుకునే డిజైన్లతో ఈ ఆభరణాలు రూపొందించబడ్డాయి. దైవత్వం నుండి ప్రేరణ పొంది, నిష్కళంకమైన హస్తకళ్ళ ద్వారా జీవం పోసుకున్న ఈ ఆభరణాలు, సేకరణలు అద్భుతమైన కొత్త డిజైన్లను అందిస్తున్నాయి. డాక్టర్ రాధిక, డాక్టర్ దివ్య, సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆకాంక్ష, స్టోర్ హెడ్ విష్ణు, అసిస్టెంట్ స్టోర్ హెడ్ నీ హాథ్, షోరూం మేనేజర్ రామారావు, హెచ్.ఎన్ ఏ కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.





# మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి:ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**పెబ్బేర్ టౌన్ కు చెందిన ధర్మారెడ్డి అనారోగ్యం తో నిమ్స్ హాస్పిటల్లో జాయిన్ చేశారు. ధర్మారెడ్డికి 4,50,000/-విలువగల ఎల్ఓసి పత్రాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ప్రత్యేక చొరవతో చిన్నారెడ్డి ఎల్ ఓ సి పత్రాన్ని అందజేసినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ నాయుడు , సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణి



**గోదావరిఖని:ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు సభ్యత్వ నమోదు కార్డులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లు, గ్రామాలకు1200 కార్డులు పంపిణి చేశామన్నారు. ఇంకా ఎవరు ఐతే తీసుకొని వారు ఉన్నారో వారు గోదావరిఖని పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి, గుండబోయిన ఓదెలు, రొడ్డ బాణమ్మ, నరెడ్డి స్వరాజ్యం, సల్ల రవీందర్, పెగడపల్లి రాజనర్సు, బేక్కం వీరేందర్, కోండి శ్రీనివాస్, సుందిల్ల స్వామి, కోండి సారిక, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతంపల్లి గ్రామంలో తరగతి గదుల కొరకు విద్యార్థుల వినతి



**గద్వాలఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అంతంపల్లి గ్రామంలో ప్రాథమిక కోన్నత పాఠశాలలో 172 మంది విద్యార్థులు గాను ఐదు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి కనుక పాఠశాల విద్యార్థులు కిశోర బాలికల సంఘం ఝాన్సీ లక్ష్మీబాయి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తరగతికి ఒక గది గాను ఇంకా 4 తరగతి గదులను నిర్మించాలని ఝాన్సీ లక్ష్మీబాయి కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి కమిటీ అధ్యక్షురాలు బి.వైష్ణవి,ఉపాధ్యక్షురాలు ఈ.వైష్ణవి, సభ్యులు మనిషా, మల్లేశ్వరి,సుప్రియ,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మార్పుపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి క్లారిటీ

**జోగులాంబ ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే, నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశాను.అంతేకానీ ఎప్పుడూ నేను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదు.సొంత ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తే నష్టపోయేది ప్రజలే, గద్వాల నియోజకవర్గ శాసన సభ్యులు,బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి.



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**● ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి ● ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి ● భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి ● ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు ● ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**






**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళు ,, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి,లతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారుఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.





## హసన్పర్తి-ఎల్లాపూర్ రోడ్డు విస్తరణకు చర్యలు

**హనుమకొండ, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** హసన్పర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు రోడ్డు చిన్నగా ఉండి రోడ్డు ప్రమాదంలో చాలా మంది మరణిస్తున్నారనీ స్థానికుల అభ్యర్థన మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సంబంధిత అధికారులతో వివరాలు తెప్పించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు సంబంధిత రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడేందుకు తక్షణమే 2 కోట్ల నిధులు కేటాయించగా నేడు ప్రత్యక్షంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, నేషనల్ హైవే, పోలీస్, మున్సిపల్, ఎలక్ట్రికల్, అధికారులతో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వయంగా పర్యవేక్షించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. హనుమకొండ – కరీంనగర్ ప్రధాన రహదారిలోని నల్లగట్టు గుట్ట, పాత సినిమా టాకీస్, కట్టకోత మిషన్, పెద్ద చెరువు కట్ట సమీపంతో పాటు సీతంపేట క్రాస్ రోడ్ ప్రాంతాలలో నిత్యం తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతూ చాలావరకు మరణిస్తున్నారనీ ఈ రోడ్డు మార్గంలో సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్లు లేకపోవడమే ప్రమాదాల కారణమని ఎమ్మెల్యే నాగరాజు దృష్టి సారించి ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టి 2 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలియజేయడంతో స్థానిక ప్రజానికం హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నాగరాజు గారికి నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. గత పాలకులు 10సం. లుగా ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొస్తే బీజేపీ బిఆర్ఎస్ నాయకులు మేము తీసుకొచ్చామని చెప్పుకోవడం చాలా సిగ్గు చేటు అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన అధ్యక్షులు కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, మండల, డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకులు సాధించిన రవీంద్ర బాలిక జూనియర్ కళాశాల విద్యార్థులు

**కోరుట్ల ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి పట్టణంలోని రవీంద్ర బాలిక జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు.మొదటి సంవత్సరం బైపిసి లో ఉమ్మె హబీబా 440 కి గాను 437 మార్కులు,ఎంపీసీ లో పి.వర్షిణి 470 గాను 464 మార్కులు సీఈసీ లో దీబా తరన్నుమ్ 500 లకు గాను 490 మార్కులు సాధించి మండలంలోనే మొ దటి స్థానంలో నిలిచారు. ఇదే విధంగా రెండవ సంవత్సరం ఎంపీ సీ లో ఎన్. శ్రీ జ 1000 మార్కులకు గాను 990, బైపీసీ లో కే.రష్మిత 1000 కి గాను 988, రుషి త అఫీఫా 1000 కి 983 సిఇసి లో జైనా బ్ 1000 కి గాను 983 మార్కులు సా ధించి స్టేట్ టాపర్ లుగా నిలిచారు వీరి ని కళాశాల బృందం మరియు తల్లిదం డ్రులు అభినందించారు.




# ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్స్ట్రక్టర్ సురేష్ సావంత్ పదవి విరమణ



**ముంబై ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ముంబైలోని బి.ఎం.సి విద్య విభాగంలో తన విధి నిర్వహించిన ఫిజికల్ టీచర్ సునీల్ సావంత్ పదవీ విరమణ పొందారు. ఆయన మొత్తం 30ఏండ్లు 9నెలల పాటు విద్యార్థుల కోసం సేవలు అందించారు. తొలుత ఫిజికల్ టీచర్ గా కామాటిపుర హిందీ మున్సిపల్ స్కూల్లో 3ఏండ్లు, టాగోర్ నగర్ హిందీ స్కూల్లో 15ఏండ్లు, అనంతరం ఏ.బి.సి.డి వార్డులకు జూనియర్ సూపర్ వైజర్ గా, ఎన్ వార్డుకు 3ఏండ్లు. చివర్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ కాలేజీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్స్ట్రక్టర్ గా చక్కగా తమ విధులు నిర్వహించారని ప్రెసిడెంట్ ప్రిన్సిపాల్ సత్యశీల కాంబ్లే, ముఖ్యఅతిథి సీనియర్ సూపర్‌వైజర్ దత్తు లవేటే ఆయనను ప్రశంసించారు. మంగళవారం ముంబైలోని గిల్డర్ ట్యాంక్ పాఠశాల హాల్లో సత్కారమూర్తి సావంత్ సార్ రిటైర్మెంట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సావంత్ సార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం తాను సైంటిఫిక్ దృకోణం ద్వారా విద్యార్థులకు సేవలందించానని, తమ ఉపాధ్యాయ వర్గం కూడా అందజేస్తారని, దేశాన్ని శాస్త్రీయ దేశంగా తీర్చిదిద్దే బాధ్యతను నెరవేరుస్తారని విజ్ఞప్తి చేశారు. ఇందులో అతిథులుగా మాజీ సీనియర్ సూపర్‌వైజర్ రాజేష్ గాడ్గే, ధైర్యధర్ పాటిల్, వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్ సావంత్, తాత్యా లవ్టే హాజరైయ్యారు. సన్మాన సభకు వ్యాఖ్యాతగా జూనియర్ సూపర్‌వైజర్ అనిల్ సానర్ వహించారు. ఉపాధ్యాయ వర్గానికి రుచికరమైన భోజనాలు అందించారు.

## గుర్తుతెలవని వాహనం ఢీకొని విరిగిన విద్యుత్ స్తంభం

**● భయాందోళనకు గురవుతున్న గో ప్రేమికులు, స్థానికులు**





**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 22, పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని గోశాల ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొన్నట్లు ఆ ప్రాంత వాసులు పేర్కొన్నారు?. రాత్రి సమయంలో ఢీకొనటంతో ఏ వాహనం ఢీకొన్నది పూర్తిగా గమనించలేకపోయామని వారు అంటున్నారు. కొందరు మాత్రం ఆ రహదారిలో కారు వచ్చినట్లుగా గుర్తించామని కారు ఎవరిది అనేది చూడలేకపోయామని కారులో ప్రయాణిస్తున్న వారు మద్యం మత్తులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. విద్యుత్ స్తంభం కింది భాగంలో పూర్తిగా విరిగిపోవడంతో గాలి దుమారానికి ఎప్పుడు ఏం జరుగుతుందో అని గో ప్రేమికులు, ఆ ప్రాంతవాసులు విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించి మరో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను వారు కోరుతున్నారు. ఇదే కాకుండా గోషాల ఎదురుగా ఉన్న రహదారిలో విద్యుత్ బల్బులు లేకపోవడంతో అంధకారం నెలకొని ఉన్నదని వెంటనే విద్యుత్ బల్బులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు గో ప్రేమికులు?.

## మెగా ఛాంపియన్ షిప్ 2025 రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలి...

**● జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం...**



**జమ్మికుంట,ఏప్రిల్22(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ వారు నిర్వహిస్తున్న మెగా ఛాంపియన్ షిప్ 2025 పోటీలను విజయవంతం చేయాలని జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు మంగళవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ తో పాటు కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఈనెల 26,27 తేదీలలో జమ్మికుంట పట్టణం డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు క్లాసికల్ వెస్టన్ జానపదం మిమిక్రీ మరియు పాటల పోటీలను ఈ ప్రాంత కళాకారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు జమ్మికుంట ప్రాంతంలో ఇంత పెద్ద గొప్ప ప్రోగ్రాంని ఏర్పాటు చేసిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు గ్రౌండ్ మాస్టర్ కలేగుర సంతోష్ ఆర్గనైజర్ చంటి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన మెదక్ జిల్లా సమత సంఘం అధ్యక్షులు మాసనగారి నాగరాజు

**టేక్మాల్, ఏప్రిల్ 21(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ను మంగళవారం జాగ్జీవన్ రామ్ సమతా సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు మాసన్న గారి నాగరాజు ఎస్సీ. ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ను ఆయన నివాసంలో . మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా లో ఎస్సీ. ఎస్టీ లపై జరుగుతున్నటువంటి దడులు, కుల బహిష్కరణలు, అవమానాలు, అంటరానితనం, చిన్నచూపు, అన్ని రంగాలలో అణిచివేతకు గురవుతున్నారని, అన్నారు.స్వతంత్రం వొచ్చి ఏండ్లు గడిచిన కులం అనే భూతం ఇంక వెంటాడుతూనే ఉంది అని అన్నారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం దళిత నాయకుడిపై జరిగిన హత్య యత్నం,దాడి గురించి తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య రాష్ట్రములో ఎస్సీ.ఎస్టీ లకు ఎక్కడ అన్యాయం జరిగిన నా దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటి పరిష్కరానికి తగిన చర్యలు తీసుకునేలా నేనున్నానని భరోసానివ్వడం జరిగింది. మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొల్పుల రత్నన్న , మెదక్ జిల్లా జాగ్జీవన్ రామ్ సమతా సంఘం ఉపాధ్యక్షులు కొమ్ము పవన్ కుమార్, మెదక్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్,నిజామాబాద్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆలూరురి శ్రీనివాస్.మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు స్వామి ఉన్నారు.



# చికాగో మృతవీరుల స్ఫూర్తితో పోరాడుదాం... కరపత్ర ఆవిష్కరణ

• ఊరు ఊరా 139వ మేడే దినోత్సవం జరుపుకుందాం..

**భూపాలపల్లి, ఏప్రిల్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రపంచ విప్లవ కార్మికోద్యమనేత కామ్రేడ్ లెనిన్155వ జయంతి సందర్భంగా కాలేశ్వరం దగ్గర కుర్సుగుప్ప లో కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసంకటిత కార్మిక సంఘాల సమాఖ్య(TAKS) రాష్ట్ర కమిటీ సభ్యుడు దాసరి రమేష్. మాట్లాడుతూ..భారతదేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేసే సంఘటిత రంగ కార్మికులు ఐదు కోట్ల మంది ఉన్నారు., 45 కోట్ల మంది ప్రైవేటు రంగ పరిశ్రమలలో అసంఘటిత కార్మికులుగా వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు.సంఘటిత రంగ కార్మికులకు ఉన్న కార్మిక చట్టాలు,హక్కులు అమలు కావడం లేదు. అసంఘటిత కార్మికుల పరిస్థితి రోజురోజుకు మరీత దయనీయంగా మారుతున్నది. దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు బ్రతుకుతెరువు కోసం పల్లెల నుండి పట్టణాల బాట పట్టారు. నగరాల్లో భవన, నిర్మాణ ,ఇతర రంగాల్లో వలస కార్మికులగా బాండేడే లేబర్ పనిచేస్తున్నారు అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండానే కోట్లాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయలేదు. మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను తీసుకొచ్చింది. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేయకపోగా, ఉన్న వాటిని అమ్మడం కోసం ప్రత్యేకంగా ఒక శాఖనే ఏర్పాటు చేసింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మకానికి పెట్టింది. సుమారు 5 లక్షల చిన్న మధ్య తరగతి పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాల్సిన



బాధ్యత కార్మిక వర్గం పై ఉన్నది. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను తొలగించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ను తీసుకువచ్చింది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను తుంగలో తొక్కింది. పార్లమెంటులో చర్చ లేకుండానే ఆమోదం చేసుకుంది. కార్మిక చట్టాలను తొలగించి కార్మికులకు ద్రోహం చేసింది..కార్మిక చట్టాలను కార్మిక హక్కులను కాల రాసింది. కార్మికుల రక్త తర్పణతో హక్కుగా సాధించి పెట్టిన 8 గంటల పని విధానాన్ని కార్పొరేట్ సంస్థలు అమలు చేయడం లేదు.పెట్టుబడిదారులు కంపెనీల్లో 10 గంటలు 12 గంటలు నిర్బంధ పని చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. మహిళా కార్మికులకు మౌలిక వసతులు కల్పించడం లేదు. పని భద్రత లేదు. మహిళలకు రక్షణలేదు .సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును కూడ అమలు చేసే స్థితిలో లేవు.1992 లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు నూతన ఆర్థిక విధానాలను అమల్లోకి తీసుకురావడం జరిగింది. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా కొత్తగా రెగ్యులర్ ఉద్యోగాలకు అవకాశం కల్పించకుండ ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల నియామకాలను తీసుకువచ్చింది. ప్రభుత్వాలు అత్యవసర సేవలు అవుట్సోర్సింగ్ సిబ్బంది నియమించి వారిని మధ్యలోనే తొలగిస్తున్నారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదు. పిఎఫ్, ఈఎస్ఐ,కనీస పెన్షన్, చట్టబద్ధ హక్కులు అమలు చేయాల్సి ఉంది.. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులరజే చేయాలి.. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని తీసుకువచ్చాయి వాటిని అమలు చేసే పరిస్థితి లేదు. 26 వేల రూపాయలు కనీస వేతనంగా గుర్తించాలి. కనీస వేతన చట్టం అమలు చేయాలి .. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయి. పేద కార్మికుల కడుపు కొట్టి పెట్టుబడి దారి గద్దలకు వేస్తున్నారు. కార్మికుల పొట్ట కొట్టి పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారు. కార్మికులకు ద్రోహం చేస్తున్నారు. రేక్కడితే కాని డొక్కాడనీ కార్మికులు ఐక్యం కావాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకుందాము. కార్మికులకు న్యాయమైన వేతనం, సురక్షిత పని వాతావరణం, మరియు గౌరవం కోసం పోరాడుదాం. చికాగో అమరవీరుల స్ఫూర్తితో . కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం అవుదాం. కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని. మే డే దినోత్సవాన్న వాడవాడలో జరపాలని దాసరి రమేష్. విజ్ఞప్తి చేస్తున్నారు..

---



# సస్పెండ్ చేయించాడనే ఆక్రోషంతో యువకుడి హత్య

**హనుమకొండ, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తన బంధువుతో అక్రమ సంబంధం కోనసాగిస్తున్నాడని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి కానిస్టేబుల్ సస్పెండ్‌కు కారణమైన సాయి ప్రకాశ్ అనే యువకుడుని దారుణంగా హత్య చేసిన కానిస్టేబుల్‌తో సహ ఐదుగురిని అరెస్టు చేసిన హన్మకొండ పోలీసులు. వీరి నుండి పోలీసులు నిందితులు వినియోగించిన ఒక కారు, రెండు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఎయిర్ పిస్తోల్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1.ప్రస్తుతం ములుగు వెంటాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాషబోయిన శ్రీనివాస్, చింతగట్టు,హన్మకొండ జిల్లా,2. దేవిలీ సాయి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర, 3. ఆలోత్ అరుణ్‌కుమార్ ఆలియాస్ పండు, హన్మకొండ, 4.సబావత్ అఖిల్ నాయక్, హన్మకొండ, 5. రాజు, హన్మకొండ, 6.చింతం నిర్మల, వెంటాపురం (వాజేడు), ములుగు జిల్లాకు చేందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 15వ తారీకున రాత్రి 11 గంటల నుండి ములుగు జిల్లా, వెంటాపురం(వాజేడు) ప్రాంతానికి చెందిన చిడెం సాయి ప్రకాశ్ (మృతుడు) హన్మకొండ అదృష్యమైనట్లుగా వచ్చిన ఫిర్యాదుపై హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా అదృష్యమైన యువకుడి బంధువులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు గతంలో మృతుడితో మనస్పర్ధలు వున్న ములుగు వెంకటాపురం కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై అనుమానం వ్యక్తం చేసుడంతో, పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని పోలీసులు నిందితుల్లో ఒకడ్కైన దేవిలీ సాయిని హన్మకొండ బస్తాండ్‌లో అదుపులో తీసుకోని విచారించగా.., మిగితా నిందితులు అందరు వరంగల్ కోర్టు వెనుక భాగంలో అటోలో వున్నట్లుగా ఇచ్చిన సమాచారంతో మరో నలుగురు నిందితులను అరెస్టు చేయగా, మహిళా నిందితురాలు నిర్మలను హన్మకొండ బస్టాండ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.., ప్రధాన నిందితుడ్కెన కానిస్టేబుల్ శ్రీనివాస్ 2009 హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికై పరస్పర బదిలీల్లో నిందితుడు హన్మకొండ బదిలీ అయినాడు. మరికొద్ది రోజులకు 317 జి.ఓ ప్రకారం మరోమారు శ్రీనివాస్ ములుగు జిల్లాకు వాజేడ్ వెంకటాపురం పోలీస్ స్టేషన్ బదిలీ అయినాడు. నిందితుడు ఈ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహించే సమయంలో ఇదే ప్రాంతంలో నివసించే మరో నిందితురాలు నిర్మలతో పరిచయం ఏర్పడిరది. ఈ పరిచయం కాస్తా ఆక్రమ సంబంధంగా మారటంతో నిందితురాలి బంధువు వరసకు కొడుకైన మృతుడు సాయి ప్రకాశ్‌తో పాటు నిందితురాని భర్త, అమె బంధువులు కానిస్టేబుల్ శ్రీనివాస్ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసారు. కొద్ది కాలం అనంతరం ప్రధాన నిందితుడు శ్రీనివాస్ తిరిగి గత ఏడాది డిసెంబర్ మాసంలో విధుల్లో చేరాడు. తనపై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ కారణమైన మృతుడి సాయి ప్రకాశ్‌పై కక్ష్య పెంచుకున్నా నిందితుడు శ్రీనివాస్ తగిన సమయం కోసం ఎదురు చూసాడు. ఈ నెల 15వ తేదిన నిందితురాలు నిర్మల తన మామాకి ఆరోగ్య పరీక్షలకై కొసం తన భర్తతో పాటు, సాయి ప్రకాశ్‌తో కలిసి హన్మకొండకు కారులో వచ్చినట్లుగా నిందితుడు శ్రీనివాస్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో, వెంటనే నిందితుడు శ్రీనివాస్ మిగితా నిందితులతో కల్సి అదే రోజు రాత్రి మృతుడు సాయి ప్రకాశ్ ఒంటరీగా ప్రయానిస్తున్న కారును ఆటో వెంబడిస్తూ సుమారు రాత్రి 11.30 సమయంలో నిందితులు గోపాల్‌పూర్ క్రాస్ రొడ్ వద్ద వున్న బేబి సైనిక్ స్కూల్ వద్ద నిందితులు కారు అడ్డగించి నిందితులు కారులో ఎక్కి కారును నడుపుతూ మృతుడు సాయి ప్రకాశ్ తీవ్రం కొట్టుకుంటూ హసన్‌పర్తి శివారు ప్రాంతంలో కారు అపి మృతుడు సాయి ప్రకాశ్‌ను నిందితులు శాలువతో గొంతుని బిగించి దారుణంగా హత్య చేసారు. హత్య అనంతరం నిందితులు మృతుడి కారులోనే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెడు గడ్డ తండా గ్రామ శివారులోని ఓ బావిలో మృతుడి మృతదేహాన్ని పడవేసి నిందితులు తిరిగి వేలేరు మీదుగా హన్మకొండ ఏషియన్ మాల్ ప్రాంతంలో కార్‌ను పార్క్ చేసినట్లుగా నిందితులు పోలీసుల విచారణలో వెల్లడిరచారు. మరుసటి రోజున మృతుడి మృతదేహాన్ని గుర్తించి జిల్లెడు గడ్డ తండా గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో అనుమాన్పడంగా మరణించిన వ్యక్తిగా హుస్నాబాద్ పోలీసులు కేసును నమోదు చేసుకున్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ఇన్స్‌స్పెక్టర్ సతీస్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ మనన్ భట్ పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి స్థాయిలో దోహదపడే చట్టం భూ భారతి చట్టం

• భూ భారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం





**హనుమకొండ, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడానికే భూ భారతి – 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని మాజి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతుల సందేహాలను రెవెన్యూ అధికారులు నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తాలేత్తకుండా భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో తహసీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**చిట్యాల, ఏప్రిల్ 22( పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ సమక్షంలో ముందస్తు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూఅందరికీ సమాన హక్కులు కల్పించి రాజ్యాంగాన్ని రూపొందించి భారత వ్యవస్థ ఒక అభ్యున్నతికి తోడ్పడే విధంగా అందరికి సమానమైన హక్కులను కల్పించిన యోధుడని కొనియాడారు అంబేద్కర్ జీవిత చరిత్ర చూసినట్లయితే చిన్నతనం నుండి ఎన్నో అవమానాలను అధిరోహించి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని తన జీవితం కోసం గాక పరుల జీవితం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడని అటువంటి జ్ఞానిని యోధుడిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదని అతని ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతృత్వం అతనిలోని రామబాణాలని వాటిని అందరూ అనుభవించాలని తమ జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలని అన్నారు తదనంతరం తన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలం రవీందర్ ధనలక్ష్మి సమీరా వాణి రాజు శివ ఎండి కలీం పాషా రామస్వామి భాస్కర్ శ్రీకాంత్ రాజేంద్రప్రసాద్ మోరిసాగర్ ఎండి షబిరుద్దీన్ పీఈటి అశోక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# ఏడాదిలోనే కాంగ్రెస్ పాలన అభాసుపాలు!



• కాంగ్రెస్ దానికదే భూస్థాపితం • రజతోత్సవం ఇంటింటి పండగ

• గులాబీ కుంభమేళా విజయవంతం చేయండి

• మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హనుమకొండ, ఏప్రిల్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏడాది కాలంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనా పూర్తిగా అభాసుపాలయిదని, ఆరోగ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు చేయలేకపోయారని, తెలంగాణ ప్రజల్ని వంచించి మోసం చేసారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27 న జరగనున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ ఏర్పాట్లను అయన మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్, వినయ్ భాస్కర్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపాన్ని ప్రజలు గమనించారని, కాంగ్రెస్ పార్టీని ఎవరూ ఏమీ చేయాల్సిన అవసరం లేదని.. దానికదే భూస్థాపితం అవుతుందని అయన ఎద్దేవా చేసారు. రజతోత్సవ సభ గులాబీ కుంభమేళా అని అయన అభివర్ణించారు. ఇది ఇంటింటి పండగ అని, లక్షలాది మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ కు, సభకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. దేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయని, కానీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రత్యేకత వేరని, రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించి దాని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు. కేసీఆర్ నాడు డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తు చేసారు. తొలి దశ ఉద్యమంలో 400 మంది విద్యార్థులు అమరులయ్యారని, 1972 లో 13 స్థానాలు గెలిచినా.. జాతీయ పార్టీలకు లొంగిపోయిన చరిత్ర చూశామని అన్నారు. కేసీఆర్ ఎన్నో సభలు, కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేసారని, సకలజనుల సమ్మె లాంటి కార్యక్రమాల ద్వారా సబ్బండ వర్ణాలను ఉద్యమంలో భాగస్వాములను చేసారని గుర్తు చేసారు. కేసీఆర్ ఆమరణ దీక్షను, ఉద్యమానికి దిగివచ్చిన కేంద్రం నాడు తెలంగాణ ప్రకటన చేసిందన్నారు. పదేళ్లలో తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని ఎన్నో పథకాలతో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలలు, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల ద్వారా తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని, తమకు కేసీఆర్, బి ఆర్ ఎస్ పాలన శ్రీరామ రక్ష అని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రపంచ విప్లవ కార్మికోద్యమనేత కామ్రేడ్ లెనిన్ 155వ జయంతి



**హైదరాబాద్ ఏప్రిల్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఈ సందర్భంగా వినమ్రంగా విప్లవ జోహార్లు!. అర్పించి,ఆ విప్లవ తపస్వీ నుండి స్ఫూర్తిని పొందుదాం!. కామ్రేడ్ గడ్డం సదానందం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. అజేయమైన కార్మిక వర్గ సిద్ధాంతం మార్క్సిజాన్ని రష్యా దేశ పరిస్థితికి సరిగ్గా అన్వయించి, ఆచరణలో నిగ్గు దేల్చి, రష్యాలో విప్లవాన్ని విజయవం తంచేసి, మానవ చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో నూతన మానవ సమాజం,సోషలిజాన్ని సిద్ధింపజేసి,ప్రపంచ కార్మిక వర్గానికి భవిష్యత్తు బాటలేసి, మార్క్సిజంను వృద్ధిచేసి, లెనినిజాన్ని అందించిన ప్రపంచ కార్మికో ద్యమనేత మహోపాధ్యాయుడు అమరుడు కామ్రేడ్ లెనిన్ .మార్క్స్,ఎంగెల్స్ లు తమ జీవితకాల మంతటిని వెచ్చిం చి,ప్రపంచ చరిత్ర గతినే మార్చే వర్గ పోరాటం,మహత్తర కార్మిక వర్గ సిద్ధాంతం మార్క్సిజాన్ని అందించారు. ఫ్రాన్స్, బెల్జియం, పోలండ్ తదితర దేశాల్లో తలెత్తి న శ్రామిక వర్గ పోరాటాలకు సారథ్యం వహించారు. పారిస్ లో విప్లవ రాజ్యా విష్కరణ సమయంలో దానికి సైద్ధాంతిక మార్గదర్శకులుగా వెలుగొందారు.ఎంగెల్స్ విప్లవ యుద్ధ క్షేత్రాల్లో బారికేడ్ల వద్ద నిలిచి,తానే స్వయంగా సాయుధుడై పోరా డుతూ, వర్కర్స్ బ్రిగేడ్స్ ని గైడ్ చేసాడు. వాళ్లిద్దరూ శ్రామిక విప్లవ తాత్విక, సిద్ధాంత శాస్త్రా ల రూపశిల్పులు విప్లవాల ఆవష్కర్తలు.మార్క్సిజం సిద్ధాంతం మాత్రమేకాదు. ఆచరణకు మార్గదర్శి. -మార్క్స్.ఏంగిల్స్ ల ప్రియ శిష్యుడు కామ్రేడ్ లెనిన్‌లి రష్యాలో ఏకకాలంలో విప్లవ సిద్ధాంత,రాజకీయ ఆవిష్కర్తగా సమాంతర పాత్రను నిర్వహించి న కృషీ వలుడు.కామ్రేడ్ లెనిన్1924 జనవరిలో మరణించడానికి కొద్ది రోజుల ముందు వరకు (పక్షవాతం తిర గ బెట్టి మెదడు పని చేయలేని స్థితి ఏర్పడేంత వరకూ) అంటే దాదాపు 35 ఏళ్ళ రాజకీయ జీవితం లెనిన్ కి వుంది. నాడు కుహనా నాగరిక యూరోప్ ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంఘ టనగా %డ% అట్టి యూరోప్ చేత అనాగరిక ఖండంగా పిలవబడే ఆసియా దేశాల రాజకీయ వ్యవస్థని కుదిపేసిన సంఘట నగా పేరొందిందే 1905 నాటి ప్రథమ రష్యన్ విప్లవం! ఆ విప్లవం నాటికి లెనిన్ వయ స్సు కేవలం 35 ఏళ్ళు! అప్పటికి ఆయన రాజకీయ జీవితకాలం 18 ఏళ్ళు. 1917 అక్టోబర్ విప్లవ ఆవిష్కర ణ నాటికి లెనిన్ వయస్సు 47 ఏళ్ళు! రాజకీయ జీవితం 30 ఏళ్ళు! మరణం నాటికి లెనిన్ వయస్సు 54 ఏళ్ళు ఒకవైపు ప్రపంచ శ్రామికవర్గ విమోచనా తాత్విక సిద్ధాంత ఆవిష్కర్తగాబీ మరోవైపు రష్యా రాజకీయ విప్లవ ఆవిష్కర్తగా లెనిన్ ఏకకాలంలో ఎనలేని సమాంతర ద్విముఖ కృషిని సాగించాడు.అట్టి లిలెనిన్ స్మరణ,స్ఫూర్తి, ప్రేరణ నేడు శ్రామిక వర్గ సంస్థలకీ, శక్తుల కీ చారిత్రక ఆవశ్యకం!. అనతి కాలంలోనే రష్యాలో విప్లవాన్ని సాధించిన లెనిన్ నుండి నేర్చుకోవల్సినవి. 1) రష్యాదేశ భౌతిక నిర్దిష్ట స్థితి గతులనిఅధ్యయనం చేసి,నాడి పట్టుకొని చికిత్స చేసే వైద్యుడి లా మార్క్సిజాన్ని దేశరాజకీయ భౌతిక పరిస్థితులకు అను గుణంగా సిద్ధాంత సరిగ్గా అన్వయించి ఆచరించిన మహనీయుడు. 2).సరైన సమయంలో సరైన రాజకీయ ఎత్తుగడలు అనుస రించాడు. 3).నీళ్ళల్లో చేపలవలె జనంతో కమ్యూనిస్టు శక్తులు మమేకమైతేనే జనవిప్లవాల ఆవిష్కరణ జరుగు తుందని ఆచరణలో రుజువు పరిచాడు. 3).ఉక్కుక్రమశిక్షణతో కూడిన బోల్షెవిక్ పార్టీని సుశిక్షితంగా నిర్మించి.పార్టీ నిర్మాణ ప్రాధాన్య తను ఎత్తి పట్టాడు. 4).సరైన విప్లవ తాత్విక సిద్ధాం తాలను రూప కల్పన చేస్తేనే సరిపోదనీ, విప్లవ ఆదర్శాలతో కూడినకమ్యూనిస్టు జీవితాన్ని ఆచరిస్తూ, సామాన్య ప్రజలకు పార్టీ నాయకత్వాన్ని అందిం చాలనీ, తానుస్వయంగా ఆచ రించి బోధించాడు. 5).సోషలిజం వచ్చిన తర్వాత కూడా స్మోల్నీ భవన్ లో నిరా డంబరంగా జీవించాడు. 6).మొత్తం 14సామ్రాజ్యవాద రాజ్యాల ముట్టడిలో తొలి సోష లిస్టు రాజ్యం ఆర్థికంగా చితికిన కాలంలో దేశప్రజలతో పాటు నాసిరకం రేషన్ తిండితో సరి పెట్టుకొని బ్రతికిన కుటుంబం లెనిన్ ది. 7).రష్యా దేశ ప్రజలందరూ రొట్టె లతో బ్రతికే రోజుల్లో రష్యా సోష లిస్టు విప్లవరాజ్యాధినేతగా కేకు లు తినే నైతిక హక్కు తనకు లేదని వాటిని తోసిపుచ్చిన ఆదర్శ విప్లవ మూర్తి లెనిన్. ఒకవైపు లైన్ రీత్యా సిద్ధాంతా న్ని , మరోవైపు లైఫ్ రీత్యా జీవితాచరణతో ప్రజల నాడిని పట్టుకొని, ప్రజల హృదయాల్ని గెలుచుకుని తిరుగులేని నాయ కుడిగా ఎదిగీ,చారిత్రక, రాజ కీయ గుణపాఠాలకీ చిరునా మా ఐన లెనిన్ విశిష్ట విప్లవ జీవితం నుండి మనం నేర్చుకుందాం!. అందుకై లెనిన్ 155వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని,విప్లవ స్ఫూర్తిని పొందుదాం.లెనిన్ విప్లవ కార్మిక వర్గ రాజకీయా లను సరిగ్గా అన్వయించు కొంటూ ముందుకేగుదాం !. ్అమర్ రహే! కామ్రేడ్ లెనిన్. లికా,లెనిన్ జీవితకథ.:-వోల్గానది తీరాన సింబీర్క్ నగరంలో మరియా-ఇల్యానికో లాయెవిచ్ దంపతులకు 1870 ఏప్రిల్ 22న లెనిన్ (వ్లదిమిర్ ఇల్యానొవ్) మూడవ సంతానం గా జన్మించాడు.**లెనిన్ తల్లి మరియా :** తన ఆరుగురు పిల్లల (అన్నా,సాష, లెనిన్, ఓల్యా, మీత్యా,మరి యా) కోసం అస్తమానం కుట్టు మిషన్ పనిలో బట్టలు కుడు తూనే ఉండేది.తన కూతుళ్ళకు కూడా బట్టలు కుట్టడం నేర్పిం చింది.ఆమె ఇతర వేరువేరు భాషలు కూడాతెలుసు కోవాల నే అభిప్రాయం కలిగి ఉండేది **తండ్రి ఇల్యానికో లాయె విచ్ :** మండల పాఠశాలల డైరెక్టర్. రైతు కొడుక్కి (పిల్లల కు)తాను చదువు చెబుతున్నా నని,ప్రజలకు మేలు చేసేందుకు జీవించాలని,విప్లవకారులు ప్రజల రక్షకులు అని అతను ఎంతో సంతోషంగా చెప్పేవారు, ప్రజలకోసం ఆయన ఎంత గానో పనిచేసేవారని,ప్రజల్లో ఆయనకు ఒక మహాపురుషుడు అనే పేరుండేదని బహెూత్నికోవ్ లెనిన్ తో చెప్పారు.లెనిన్ చిన్నతనంలో తన సోదరీ.సోదరులు,తండ్రితో జరిపిన సంబాషణ:-1).ఈ భూమ్మీద జీవకోటి ఎలా ఆరంబ మయ్యింది. మనమిక్కడ ఎందుకున్నాము?. మన ప్రయోజనం ఏమిటీ. మనజీవితాలకు అర్థం ఏమిటని ఆలోచించి సమాదానాలు కనుగొనడం. కష్టించి పని చేయడంలో ఎంతో ఆసక్తిని కన బరిచేవాడులి. 2).దొబ్రొల్యూబొన్.పీసరేవ్.బెలీన్ స్కీ. గేర్ త్సెన్ లాంటీ విప్లవ ప్రజాస్వామిక వాదుల గ్రందాలు చదివి. పాఠశాలలో ఎన్నడూ నేర్చుకోజాలని విషయాలను తెలుసుకున్నాడు.అవి ఆనాటి సామా జిక వ్యవస్థలోని అన్యాయాలను గురించి లెనిన్ కళ్ళు తెరిపించాయి. 3).లెనిన్ తో అతని తండ్రి నేను ఇప్పు డే స్టెప్పిలోని ఒక గ్రామం నుంచి వచ్చా నంటూ ఆ గ్రామ పెద్ద ఆ గ్రామాన్నంత టిని తన కాళి చెప్పు కింద పెట్టుకున్నాడని, గ్రామ రైతులెవరూ అతనితో ముఖాముఖి మాట్లాడడానికి సాహసించరనీ, ఎందుకంటే వారికి సొంత భూమి కొద్దిగానే ఉంటుంది. భూమి అంతా జమీందార్లదే,జనవరి నెల వచ్చేసరికి పేదకుటుంబాలకు ధాన్యం మిగులదు, దాంతో ఆ గ్రామ పెద్ద పాఠశాల టీచర్ అతనితో ఇచ్చకాలాడటం లేదని, ఆమె అంటేనే అతనికి గిట్టడంలేదు. అందుకే ఆ టీచర్ను సతాయిస్తున్నాడు. ఎలాగంటే అత్యంత నిర్మానుష్యమైన ప్రదేశంలో,స్కూల్ భవనం ఉన్నది. ఈదురుగాలు ల కు గురిఅవుతూ ఉంటుంది,టీచర్ కోసం చిన్నగది ఉంటుంది కానీ, ఆమె చదువుకోవడానికి వార్తా పత్రికలు గానీ, పుస్తకాలు గాని లేవు.చలి కాలంలో చలిమంట వేసుకో వడానికీ వంటచెరుకు లేదు.ఇక ఊహించుకోండి.. అని చెప్పగానే లెనిన్ తన 9ఏండ్ల చిరుప్రాయంలోనే తనతండ్రిపై నీవు వెంటనే టీచర్ను సమర్థించి ఉండాల్సిందని బిగ్గరగా అరిచి ఒక మహిళపై జరిగిన వేధింపుల పట్ల తీవ్రంగా స్పందించాడు. 4). తన తండ్రి చెప్పిన విప్లవకారులు ప్రజల రక్షకులు,ప్రజలకు మేలు చేసేందుకు జీవించాలీ,అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించడం మొదలు పెట్టాడు.వాటిపట్ల అవగాహన ఏర్పడి నప్పటికీ విప్లవాత్మక కార్యకళాపం అంటే ఏమిటో లెనిన్ కు మొదట తెలి యదు. ధనికులు సోమరిపోతుల్లా ఉన్నారు. కానీ వారే అన్ని సౌఖ్యాలు పొందుతారు. పేదలు ఎముకలు విరిగేటట్లు పనిచేస్తున్నారు. అయినా వారికి కనీస సౌకర్యాలులేవు. దేవుడు అంటే నమ్మకం లేదు.జార్ చక్రవర్తి అంటే అయిష్టం. కానీ దీని కంతటికీ వ్యతిరకంగా పోరాటం సాగించడం ఎలాగో తెలియదు.జీవితంలో జరిగే అన్యాయాల గురించి ఎంతగానో ఆలోచించేవాడు. ఈ క్రమంలోనే 1887 మార్చి 1వ తేదీన ఒక విద్యార్థి బృందం మూడవ జార్ చక్రవర్తి (అలెక్సాండ్ర్) హత్యకు ప్రయత్నించారని,ఆహత్యా ప్రయత్నంలో పాల్గొన్న ఐదుగురు విద్యార్థులు ఉరితీయ బడ్డారు. అనే బహిరంగ ప్రకటనను చదివాడు. పట్ట ణమంతా పోస్టర్స్ ను అతికించారు. వాటిల్లో ప్రభుత్వ పాఠశాలల మండల డైరెక్టర్ గారి తెంపరైన కుమారుడు కూడా ఉన్నాడని అందులోవ్రాసి ఉంది. దానిలో సెకండరీ స్కూల్ లో బంగారు పథకం తో ఉత్తీర్ణుడై సెంట్ పీటర్స్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేరిన తన అన్న "సాష" కూడా ఉన్నాడని లెనిన్ గ్రహించాడు. సాషని ఉరి తియ్యటంతో లెనిన్ తల్లిని ఎవ్వరూ పలుకరించటం కూడా లేదు, పలుకరించ కుండా ఉండేందుకే లెనిన్ తల్లి కనబడగానే రోడ్డుకి అవతలి వైపుగా తొందర, తొంద రగా వెళ్లి పోయేవారు.ఆమెతనకొడుకు జార్ ను చంపేందుకు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాడని, అందువల్లనే తన కొడుకును జారు ప్రభుత్వం ఉరితీసి చంపివేసిం దని తెలిసినా, ఏనాడు కూడా ఆమె నామోషిగా బాద పడలేదు.ఆమె మనోభావాన్ని, ఆత్మగౌరవాన్నిఏమాత్రం తగ్గించుకోలేదు. అంతేగాక ఆమె తలపైకెత్తి సగర్వంగా నడిచి వెళ్ళేది. 6).లెనిన్ జామెట్రీలోనూ, ట్రిగ్నామెట్రీ లోనూ ప్రథమ స్థానం విద్యార్థి,ఈ సమయంలోనే లెనిన్ కూడా చదువులో ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణుడై నాడు, అందుకు అతనికి వచ్చిన బంగారు పతకాన్ని ఇవ్వడానికి కూడా ఉరితీయ బడిన అతని తమ్ముడనీ, ఆ పతకాన్ని ఇవ్వాలా! వద్దా!.అని చాలా ఆలోచించా రు. చివరికి ఇచ్చారు. 7). లెనిన్ తన అన్న గురించి: సాష నువ్వు జారును ద్వేషించినావు సరే, అతన్ని చంపాలనుకున్నావు, చంపడం వల్ల దేశంలోని పరిస్థితులు మారిపోతా యని,అది ప్రజలకు ఇంత కంటే మంచి జీవితాలను ప్రసాదిస్తుందని అనుకు న్నావు.ఆరు సంవత్సరాల క్రితమే విప్లవ కారులు రెండవ అలెక్సాండ్ర్ ను హత్యచేసారు.పరిస్తితి ఏమైనా మెరుగైందా?.ఏమి కాలేదు. పాత జార్ స్థానాన్ని కొత్త జార్ తీసుకున్నాడు. రెండవ అలెక్సాండ్ర్ పరిపాలన క్రింద కంటే మూడవ అలెక్సాండ్ర్ క్రింద పరిస్థితులు ఏమైనా మెరుగయ్యా యా అంటే "పిసరు" కూడా కాలేదు.అంటే నీ పోరాట పద్ధతి సరైనది కాదన్నమాట!. మరో మార్గం ఉండితీరాలని అనుకొంటూ అటువైపుగా ఆలోచనా చేయసా గాడు లెనిన్. 8).కజాన్ విశ్వవిద్యాలయంలో "లా" కోర్సు లో చేరాడు. సీంభీర్స్ సెకండరీ పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పటికంటే ఇక్కడ ఎక్కువ స్వేచ్ఛ ఉంటుందని అనుకున్నాడు.కానీ అతడు పొర బడ్డాడు.ఇక్కడి విశ్వ విద్యాలయ సూపర్ వైజర్లు ప్రతీ విద్యార్థి కార్యకళా పాల గురించి,మాటలు గురించి ఎల్లప్పుడూ తెలుసుకుంటూ ఉంటారు. ఎవరైనా జార్ కు గాని,జార్ ప్రభుత్వానికి గాని వ్యతిరేకంగా మాట్లాడుతు న్నారేమోననీ జాగ్రత్తగా కని పెడుతూ ఉంటారు. పేద విద్యార్థుల విషయంలో చదువు చెప్పడానికి తీసుకునే రుసుము అనేక సార్లు పెంచబడినందు వలన వాళ్ళు చదువు కోవడం కష్టం అయ్యింది. కజాన్ విశ్వ విద్యాలయంలో జీవితం జీవితఖైదులో ఉన్నంత కఠినంగా ఉండేది.9).లెనిన్ తన 18వ ఏటనే 1887 డిసెంబర్ 4న జరిగిన విద్యార్థి తిరుగుబాటులో పాల్గొన్నందుకు లెనిన్ ను విశ్వ విద్యాల యం నుండి వెళ్ళగొట్ట బడ్డాడు. అదే రోజు రాత్రి పోలీసులు లెనిన్ ఇంటికి వచ్చి విప్లవ రాజకీయా ల్లో పాల్గొన్నాడనే నెపంతో అరెస్టు చేశారు. కొద్ది రోజుల తర్వాత కొకుష్కినో గ్రామానికి వెల్లగొట్ట బడ్డాడు. అక్కడ లెనిన్ నిరంతరం పోలీసు నిఘా క్రిందే గడుపాల్సి వచ్చింది. ఈ సమయాన్నే విప్లవ మార్గాన్ని ఎంచుకున్నాడు.ప్రతి దినంలోనూ ఎక్కువ సమయం పుస్తకాలు చదవడంతోనే గడిపేవాడు. 10).లెనిన్ అభిమాన రచయిత చెర్నిషేవ్ స్కీ :-రష్యాలో ఆనాటి సాంఘిక వ్యవస్థ ను అత్యంత స్పష్టంగా వివేచన చేశాడు. జార్ ఉన్నతాధికారులు, ఫ్యాక్టరీ యాజమానులు, భూస్వాములు, రష్యా దేశాన్ని పరిపాలించే వారు. మరోవైపున కార్మికులు,కర్షకులు నికృష్ట మైన జీవితాలను గడిపేవారు.చెర్నిషేవ్ ఈ దురన్యాయాలను తూర్పార పట్టా డు. దీనికి పరిష్కారం వర్గ పోరాటం, విప్లవం మాత్రమేనని రుజువు పరిచా డు. ఆయన రచనలను వొలోద్య పదేపదే చదివేవాడు,చదివిన ప్రతీసారి ఏదో ఒక కొత్త విషయాన్ని కనిపెడుతూ ఉండేవాడు.చెర్నిషేవ్ రచనలు, ఉప న్యాసాలు,విప్లవ బావాలు లెనిన్ భావనను ఉద్రిక్త పరిచాయి. 11).లెనిన్(వొలోద్య)కు చాలా ఆలోచ నలున్నాయి.అతని పతకాలు కూడా అంతే. 12). లక్ష్యం. విప్లవ పోరాటమే లెనిన్ జీవితలక్ష్యం. అతను తన జీవితాన్ని ప్రజలకు స్వాతంత్రాన్ని,సౌఖ్యాన్ని చేకూ ర్చేందు కు గాను జార్ కు, ధనికులకు వ్యతి రేకంగా సాగే పోరాటానికి తన జీవితాన్ని అర్పించ దలుచుకున్నాడు. అతని జీవిత లక్ష్యం విప్లవ పోరాటం కానీ జీవనం గడిపేందుకు ఏదో సాధనం ఉండాలి కదా. అందుకని అతను తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి ఏదో ఒక వృత్తిని అవలంబించాల్సివచ్చింది. 13).నిజమైన తన జీవిత కృషిని, విప్లవం కోసం కృషిని ఆయన ఇక్కడే ప్రారంభించాడు. న్యాయవాద పరీక్ష పాసై తన సోదరి (చెల్లెలు ఓల్యా)వద్దకు వెళ్ళాడు.ఆమె జ్వరంతో ఉంది.ఆమె పరిస్థితి క్షీణించింది.ఆమె1891 మే 8న సాష ఉరితీయబడిన తర్వాత సరిగ్గా నాలు గు సంవత్సరాలకు మరణించింది. ఓల్యాను సమాధి చేసిన అనంతరం అతని తల్లీ ప్రస్తుతం తమ మిగతా కుటుంబం ఉంటున్న సమారకు తిరిగి వెళ్ళాడు. ఆయన సమారలో గడిపిన పది సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. తన న్యాయవాద పరీక్షకు అక్కడే సిద్ధమయ్యాడు.కారల్ మార్క్స్ రచన ల అధ్యయనం ప్రారంభించాడు. 14).మార్క్స్ క్యాపిటల్ చదివినప్పుడు దిగ్భ్రాంతి చెందాడు. మార్క్స్ ఉప దేశాలలోని సత్యం,సుస్పష్టం ఇందులో (కాపిటల్ లో) మార్క్స్ పెట్టుబడిదారు ల పై కార్మికవర్గం విజయం సాధించు తుందని, అధికారాన్నంతటినీ తన హస్తగతం చేసుకొని, ఈ భూగోళం మీద ఒక కొత్త, కమ్యూనిస్టు సమాజా న్ని నెలకొల్పుతుందని నిరూపించాడు. ఇక లెనిన్ కు తన మార్గం ఎంపిక అయింది. దాని నుండి ఇక తానెప్పు డూ వైదొలగలేదు. 15).మార్క్స్ అనుచరులను మార్క్సిస్టులని అంటారు. లెనిన్ మార్క్సిస్టు అయ్యాడు. సమారలోనీ ఒక రహస్య మార్క్సిస్టు అధ్యయన బృందంలో చేరాడు. ఆయన కార్య కలాపాలు బైటపడి ఉంటే అరెస్టు అయ్యేవాడు. సమార లో విచారణ న్యాయవాదిగా చాలా కేసులలో స్థానిక రైతుల తరుపున, పేద ప్రజల తరఫున వాదించాడు. న్యాయవాదిగా పని చేస్తూనే తన రాజకీయ అధ్యయనాన్ని కొనసాగించాడు. 16).మార్క్స్ ఉపదేశాలను మనం కార్మికుల్లోకి తీసుకెళ్లాలి. మనం కార్మికు లతో ఏకమై విప్లవానికి సన్నాహాలు ఆరంభించాలి!.అని కార్మిక వర్గవిముక్తి పోరాట సంఘం ఏర్పడింది. 17)."రష్యన్ కార్మికుడు విజయవంత మైన కమ్యూనిస్టు విప్లవానికి బాహట పు రాజకీయ పోరాటం అనే తిన్నని మార్గాన్ని అనుసరిస్తాడు" అని ఆయన రాసిన గ్రంథం కమ్యూనిస్టు విప్లవం కోసం ముందుకు సాగవలసిందిగా రష్యన్ కార్మికులకు విజ్ఞప్తి చేసింది. అంతకు ముందు ఎవ్వరూ కూడా రష్యన్ కార్మికులకు అంత ధైర్యంగా చెప్పలేదు. 18).కేవలం 24 ఏళ్ల వయసు లోనే నాలుగు కరపత్రాలు వ్రాశాడు. %ఖ%)బానిసత్వం నుంచి తమ్ము తామే విముక్తులను గావించు కోకపోతే ఇతరులెవరూ ఆ పనిచేయరు. దానికై %ఎ%)కార్మికులు నిర్మాణ యుతులు కావాలి. %ఏ%).వట్టి చేతులతో పోరాడటం సరికాదు. %ఒ%).మీరు మమ్మల్ని అణచలేరు. 18).1895 డిసెంబర్ 8న పోరాట సమితి సమావేశం జరిగింది. దానిలో "రహస్య పత్రిక"గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అదే రోజు రాత్రి లెనిన్ తన రూంలో అరెస్టయ్యాడు. ఖైదీ కొట్టు నెం-193. అదే రోజు మరో 160 మంది అరెస్టు చేయబడ్డారు. జైలు నుంచి కరపత్రా లను (పాలతో వ్రాసి)పోరాట సమితికి పంపుతున్నాడు. పోరాట సమితి కార్యకలాపాలు సాగుతూనే ఉన్నాయి. సమ్మెలు,లాకౌట్ లు కొనసాగుతూనే ఉన్నాయి. 19).1898మే7న లెనిన్ తనకు కాబో యే భార్య నదేజ్దాకొన్ స్తంతినోన్నా ఏ నాద్యా కూడా విప్లవ కార్యకలాపాలలో బాగంగా అరెస్టు చేయ బడి సెయింట్ పీటర్స్ బర్గ్ జైళ్ళో నిర్బంధించబడింది. 20).మేడే దినోత్సవం ఘటనలు:- లెనిన్ ఇంటిపై దాడిచేసి, సోదా చేయడం జరిగింది. 21)."అగ్నికణం నుంచి మహా జ్వాల రగులుతుంది." ఇస్క్రా రహస్య పత్రిక అది ఎవరి వద్ద ఉన్న వారు అరెస్టు చేయబడతారు.22).లెనిన్ తన 35 ఏళ్ల వయసులో జర్మనీ వెళ్ళాడు అక్కడ ఇస్క్రా రహస్య పత్రికను ముద్రించాలని నిర్ణయించబడింది. ఇస్క్రా పత్రికా ముద్రణా కాగానే ఇప్పుడు మనకొక మన సొంత కార్మిక విప్లవ పత్రిక ఉందని అనుకున్నాడు. 23).ఇస్క్రా పత్రిక సంపాదకుడు లెనిన్:- ఈ వార్తా పత్రిక కార్మికుల, కర్షకుల పరిస్థితులలోనూ,జీవన పరిస్థితుల లోనూ జరిగే అన్యాయాల గురించి వారి కళ్ళు తెరిపించింది. వారిని దోచుకుంటూ ఉన్న జారిస్టు ప్రభుత్వా నికి,భూస్వాములకు,ఫ్యాక్టరీ యజమానులకు వ్యతిరేకంగా పోరాడ మని ఇస్క్రా బోధించింది. వారందరినీ ఒక రాజకీయ పార్టీగా ఐక్యమై,రానున్న విప్లవానికి సన్నద్ధులు కావాలని ఆ వార్త పత్రిక విజ్ఞప్తి చేసింది. 24).కార్మికుల వార్తాపత్రిక అయినా ఇస్క్రా చే ఉద్దీపింపజేయబడి ఒక మహత్తర మైన విప్లవోద్యమం రష్యా లో శక్తిని పుంజుకుంటున్నది.ప్యాక్టరీల నుంచి మిల్లులు నుంచి కార్మికులచే వ్యాసాలు పంపబడేవి వ్లాదిమిర్ ఇల్యీష్(లెనిన్)ఇస్క్రా కోసం వ్రాసే వ్యాసాలే గాక గ్రంథాలను కూడా వ్రాశాడు. 25).1901 డిసెంబర్ లో వ్లాదిమిర్ ఇల్యీష్ తన రచనల కింద లెనిన్ అనే పేరుతో సంతకాలు చేయనారంభించాడు. 26).బోల్షెవిక్ లుగా పరిణితి చెందిన ఇల్యీష్ దంపతులు మొదట సుందర మైన జెనీవా సరస్సు ఒడ్డున గల జెనీవా నగరంలో..మ్యూనీచ్ లో నివసించే వారు. మ్యూనీచ్ పోలీసులు త్వరలోనే ఇస్క్రా సంగతిని పసి గట్టా రు.అందుకని వారు వూరు విడిచి పెట్టి లండన్ కు వెళ్ళవలసివచ్చింది.ఒక సంవత్సరకాలం పాటు పత్రికను లండన్ నుండి నడిపారు.ఇంగ్లాండ్ లోకూడా ఉండటం ప్రమాదకరం అయ్యింది.తిరిగి జెనీవా సమీపంలోని సెషేరోన్ కు తీసుకువచ్చింది పత్రికా. 27).1903 లో శ్రామిక వర్గ పార్టీ మేనిఫెస్టో, పార్టీని నిర్మించే విదానం గురించి వివరిస్తూ ఏం చేయాలి? అనే గ్రంథాన్ని రచించాడు. 28).1903జూలైలో రష్యన్ కామ్రేడ్స్ అధికంగా రావడంతో సషెరోన్ గ్రామం లో పెద్ద చర్చ అయింది.పార్టీ రెండవ మహాసభకు వస్తున్నారని ఆ గ్రామస్తు లకు తోచలేదు. ప్రతినిధులు బెల్జియం రాజధాని బ్రస్సెల్స్ లో పెద్ద పిండి గిడ్డంగిలో రహస్యంగా పార్టీ రెండవ మహాసభ జరిగింది. 29).ఈమధ్య కాలంలో 37 సమావేశాలు జరిగాయి.వాటిల్లో 120 సార్లు ప్రసంగించాడు.పోలీసులు రావడంతో మహాసభను మరో చోటికి మార్చవలసి వచ్చింది. లండన్ లో కొనసాగాయి. బోల్షి విక్కుల అండదండలతో లెనిన్ విజయం సాధించాడు. 30).1905 జనవరి 9న సెంట్ పీటర్స్ బర్గ్ లో వెయ్యి మంది కార్మికులు చంప బడ్డారు.మరో ఐదువేల మందికి పైగా గాయపడ్డారు. 31).మెన్షివిక్కులు ఇస్క్రా పత్రికను కైవసం చేసుకున్నతర్వాత"వ్పెర్యోద్" (ముందడుగు)పత్రిక తెచ్చాడు.రష్యాలో అంతర్యుద్ధం మొదలైంది తిరుగుబాటు ప్రారంభ మైంది.32). సముద్రంపై ఎర్ర జెండా:-1905 జూన్ 14న జార్ జెండా స్థానంలో నావికులు స్వంత విప్లవ అరుణ పథకాన్ని ఎగరవేశారు. 11 రోజులు 11 రాత్రులు ధనికులను భయ పెట్టావు. విప్లవ పతాకం పట్ల నీవు విశ్వాసం చూపావు, నీ పేరు చరిత్రలోనిలిచే ఉంటుంది , నీవు యుద్ధ నౌకవి అని లెనిన్ ను కొనియాడారు. 33).రహస్య సమావేశాలు, మాస్కో:- పీటర్ బూర్ ఎక్ ప్రెస్‌లో ఈ సమ్మె మూలంగా లెనిన్ జెనీవా నుండి రష్యాకు వచ్చా డు.భార్యాభర్తలు ఇరువురూ పేర్లు మార్చుకొని రష్యాలోనే ఉన్నారు. 34).1905 డిసెంబర్ 7న మాస్కోలో మరో సమ్మెకు పిలుపునివ్వ బడింది. అప్పుడే కార్మిక సాయుధ కార్మిక దళాలు కార్యాచరణకు పూనుకున్నాయి. కార్మికులు ఆయుధాలు చేతపట్టారు. సరైన పనేనని లెనిన్ నొక్కి చెప్పాడు. అక్టోబర్ విప్లవం విజయవంత మైంది.కార్మిక వర్గ నాయకత్వాన రష్యాలో ఎర్ర జెండా రెపరెపలాడింది.విజయ వంతంగా యు.ఎస్. ఎస్.ఆర్ ఏర్పడింది.



గడ్డం.
సదానందం,
సిపిఐ ఎంఎల్
మాస్ లైన్
తెలంగాణ రాష్ట్ర
కార్యదర్శి వర్గ
సభ్యులు సెల్
నెం:
9398188064.